


మహిమ
# శబ్దం
...శబ్దము వచ్చిన తరువాత
యేసు మాత్రమే అగపడెను
- లూకా 9:36
ఆధ్యాత్మిక వారపత్రిక
RNI No. APTEL/2007/20130
Postal Regd. No. H/RMY/61/2023-25
Despatch Head Post Office, RJY
www.mahimasabdam.com
mahimasabdam.tv@gmail.com
Post Box No.3, SriRamNagar Post, RJY-5

సంపుటి : 20 సంచిక : 05 ఎడిటర్ : జి.ఎస్.రావు, 9390209376 శుక్రవారం, ఏప్రియల్ 19 - 25, 2024 వెల : నెలలో పక్షమునకు రూ. 25/- పేజీలు : 12

# ఆఖరి కాలపు ఆనవాళ్లు



'అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును అని తెలుసుకొనుము. ఏలయనగా...'

చివరి దినాలు అపాయకరముగా ఉంటది. ప్రమాదాల ఆపదల పుట్టగా ఉంటవి. మంచి తరుగుతుంది, చెడు పెరుగుతుంది. శాంతి క్షీణిస్తుంది, అశాంతి వర్ధిల్లుతుంది. క్షేమం తక్కువ క్షామం ఎక్కువవుతుంది.

ఎందుకిలా జరుగుతుంది? అనే ప్రశ్నకు జవాబుగా "ఏలయనగా" అని చెప్పబడుతుంది. ఏలయనగా అంటే ఎందుకనగా - అందుకు కారణాలు పొందుపరిచాడు. నేను ఆ కారణాలను లెక్కించాను. వాటి సంఖ్య 19+2 గా గుర్తించాను. "ఏలయనగా మనుష్యులు స్వార్థ ప్రియులు, ధనాపేకక్షులు, బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేనివారు, అపవిత్రులు, అనురాగరహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు. పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునైయుందురు. ఇట్టివారికి విముఖుడవైయుండుము" (2తిమోతి 2:5). ఈ కారణాలు ఈ ఆఖరి దినాల 'గుణాలు' లేక లక్షణాలు అని గ్రహించాలి. "ఏలయనగా" అనే మాటతో మొదలైన కారణాలను కాస్త లోతుగా ఒకటొకటిగా పరిశీలిద్దాం - "ఏలయనగా మనుష్యులు" (2తిమోతి 3:2).

**1. స్వార్థప్రియులు (2తిమోతి 3:2) :**

అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును అని తెలుసుకొనుము. ఏలయనగా "మనుష్యులు స్వార్థ ప్రియులు"

'స్వార్థ ప్రియులు' అంటే స్వంతాన్ని ప్రేమించుకోవడం, ఒకడు తనను ప్రేమించుకోవడం తప్పుకాదు. నిన్ను వలె నీ పొరుగు వానిని మరియు నీ భార్యను ప్రేమించవలెనని చెప్పిన మాటలో 'తనను' ప్రేమించాలి అనే అర్థం ఉంది కదా! ఈ మాటలో ఉన్న 'లోటు' ఏమంటే - తనను అతిగా ప్రేమించడం, అవతలివానిని బొత్తిగా లెక్క చేయకపోవడం, వారి అక్కరలలో సాయపడక పోవడం నేటి అపాయాలకు ఒక ముఖ్యకారణం. మనుష్యులు ఎంతకీ తను సుఖము, తమ లాభము, తమ మేలు చూచుకోవడమే గాని పరులకు అట్టి మంచి జరిగించాలని ప్రయత్నించక పోవడం; "లేమిలో, బాధలో ఉన్నవారిని ఉన్నవాళ్ల బాగున్నవాళ్ల పట్టించుకోకపోవడం - దాడికి, దోపిడికి, కడుపు మంటకు, విప్లవాలకు దారి తీస్తుంది. తన కడుపే నిండాలి. తన చేనే పండాలి అనుకోవడం, పరాయివాడు చచ్చినా పరవాలేదనుకొనే నైజం ఈ అంత్యదినాలను అపాయకరంగా మార్చేస్తున్నాయి.

**2. ధనాపేకక్షులు (2తిమోతి 3:2) :**

అంత్యదినాలలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా - "మనుష్యులు ధనాపేకక్షులు".

ఒక వస్తువును కలిగియుండడం, ఒక వ్యక్తిని ఎరిగియుండడం వేరు. వాటిని, వారిని ప్రేమించడం వేరు, అపేక్షించడం అంటే ఆశించడం, ప్రేమించడం, అతిగా మనసు పెట్టడం. ధనమనేది నిత్యజీవితంలో ఒక భాగం. ధనం లేకుండా జీవన వ్యవహారాలు నడవవు. ధనమును కనుగొన్నది నరులే. మనీకి వెల యిచ్చిందీ మనమే. "ధనాపేక్ష సమస్త కీడులకు (అన్ని అనర్థాలకు) మూలము" (1తిమోతి 6:10).

ఇది వట్టి అపేక్ష కాదు ప్రేమ మాత్రమే కాదు ఎగబడడం పడి చచ్చిపోవడం. ముప్పొద్దు దాని గూర్చియే తపించిపోవడం. వేరొక తర్జుమాలో ఈ భాగాన్ని చదువుదాం. "సంతృప్తితో ఉండి, భక్తిని అవలంబిస్తే అదే ఒక గొప్ప ధనం. ఈ లోకంలోకి మనవేమి తీసుకురాలేదు. ఈ లోకం నుండి ఏమి తీసుకుపోలేం. మనకు తిండి, బట్ట ఉంటే చాలు. దీనితో తృప్తి పొందుదాం. కాని ధనవంతులు కావాలనుకొనే వారు ఆశలకు (పేరాశ) లోనై మూర్ఖత్వంతో హానికరమైన ఆశల్లో చిక్కుకు పోతారు. అవి వారిని అధోగతి పట్టించి పూర్తిగా నాశనం చేస్తాయి. ధనాశ అన్నిరకాల దుష్టత్వానికి మూలకారణం కొందరు ధనాన్ని ప్రేమించి, క్రీస్తుపట్ల ఉన్న విశ్వాసానికి దూరమైపోయారు. తద్వారా దుఃఖాల్లో చిక్కుకుపోయారు'' (1తిమోతి 6:6-10). ఈ భాగములో కొన్ని మాటలు గమనించాలి. డబ్బును ప్రేమించడం వలన (ఎగబడడం వలన, అతిగా ప్రేమించడం వలన) వచ్చే అనర్థాలు, నష్టాలు, హాని, అపాయం ఎంతో చెప్పబడింది.

అట్టివారు - శోధనలోను, ఉరిలోను, అవివేకమైన, హానికరమైన దురాశలలో పడిపోవుదురు నాశనములోను, నష్టములోను ముంచివేయును.

ఇన్ని అపాయాలు - ఇకెన్నో ప్రమాదాలు మన దినాల్లో చూస్తున్నాం. డబ్బే డబు - డబ్బు తప్ప మరేమీ కనబడడం లేదన్నట్లున్నది. కేవలం డబ్బు కోసం ఎంతటి నేరాన్నైనా, ఘోరాన్నైనా చేయడానికి జనం జంకడం లేదు.

ఆస్తికోసం అన్నదమ్ములను అడ్డంగా నరికేస్తున్నారు. తల్లిదండ్రులను తగలబెడుతున్నాం. అలి అని కూడా జాలిపడక, భర్తలు కాలయములై బహు కర్కశముగా చిత్రహింసలు పెట్టి చంపేస్తున్నారు. ఇంత కారం, ఘోరం దేనికి? ధనం కోసం, ఆస్తి కోసం, వీటి కారణంగా అనేకులు చిక్కుల్లో యిరుక్కుపోయారు. జైలుపాలవుతున్నారు. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. పరువు పోగొట్టుకుంటున్నారు. భయంతో, బెంగతో బ్రతుకుతున్నారు. ఇవన్నీ ఈ కాలపు ప్రత్యేకతలు. గతంలో ఇవిలేవా? అంటే ఉన్నవి - గాని చాలా తక్కువ. అడపా దడపా జరిగేవి గాని ఇప్పుడివి నిత్యకృత్యాలు. హత్యలు, సాలు, మానభంగాలు సర్వసామాన్యమైపోయాయి.

**3. బింకములాడువారు (2తిమోతి 3:2) :**

"అంత్యదినాలలో అపాయకరమైనకాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు బింకములాడువారు".

మరొక తర్జుమాలో గొప్పలు చెప్పుకొనే వారు అని ఉంది. "బింకం" అనగా బిగుసుకు పోవడం. మొండి తనం. తన మాటే (తన పంతం) చెల్లాలని పట్టుపట్టడం. రాజీకి రాకపోవడం.

ఇది ఒక గుణం, తత్వం, నైజం. కొంతమంది ఎంతమంది చెప్పినా వినరు. పంతానికి పోతారు. బిగువు చూపిస్తారు. ఇందువలన సమస్యలు జఠిలమవుతాయి. పరిష్కారం కావు. పంతాలు **(తరువాయి 2వ పేజీలో)**



# ఆఖరి కాలపు ఆనవాళ్ళు



(1వ పేజీ తరువాయి) పెరిగి కోట్లాటలకు దారి తీస్తాయి. ఇది కూడా అంత్యకాలపు లక్షణం. మొండి తనం మంచిది కాదు. ఒకరు చెప్పే మంచిని గూర్చి ఆలోచించాలి. గొప్పలు చెప్పుకోవడం. తమకు లేనివి ఉన్నట్లు చెప్పి, తమవి కానిది తమవని చూపి, ఇతరులకు తాము 'గొప్ప' అనే భావన కలిగిస్తారు. గొప్పలకు పోయి పప్పులో కాలేస్తున్నారు. గొప్పలు చెప్పి తప్పులు చేస్తున్నారు- అపై ముప్పుకు లోనవుతున్నారు.

**4. అహంకారులు :**

అంత్యదినాలలో అపాయకరమైనకాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు అహంకారులు".

గర్విష్టులు. ఇది కూడా అంత్యకాలపు గురుతు. అపాయాలకు ఒక కారణం. పొలములో గడ్డి (బీడు) మొలచినట్లు కొందరిలో 'గర్వం' బాగా పెరిగి పోతుంది. మనిషి ఎదిగినా పరవాలేదు గాని మనిషిలో గర్వం పెరిగితే అది ప్రమాదం. ఆనందంగా బ్రతకాలను కొనే వారిలో 'అహంకారము పెరిగితే జరిగేది నాశనమే'. జనాన్ని పాడుచేసేది పేదరికం, వ్యాధి మాత్రమే కాదు గర్వం. గరు సర్వనాశని అహంకారం మొఖాన అపాయం వేలాడుతుంది.

"నాశనమునకు ముందు గర్వం నడుచును పడిపోవుటకు ముందు అహంకారమైన మనసు నడచును" (సామెతలు 16:18). అహంకారి తనకు తానే అపకారి వినయం విలువైనది. ఘనతకు మూలం ఇది. అహంకారముతో ఎవనిని దిక్కరించకు. దేవుని ఆజ్ఞను వెక్కిరించకు. ఇట్లైతే నీవు అక్కరకు రావు. లెక్కలో చేరవు.

**5. దూషకులు దేవదూషకులు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు దూషకులు, దేవదూషకులు".

నేటి అపాయాలకు, అవమానాలకు 'దూషణ, దేవదూషణ' కూడా కారణమే. దూషించడం చెడ్డపని, భాషించడం దొడ్డపని. దూషించడమే కొందరి భాష, పరులను నిందించడం, వారిని గూర్చి చెడ్డమాటలు చెప్పడం కొందరికి అలవాటు, కాదు హా; కొందరు 'తిట్టు' పురాణములో దిట్టలు. తిట్టుతో నెట్టుకు రావాలనుకొంటారు. ఇందులో అపాయమే గాని ఉపాయముండదు. దూషణ నాయకత్వానికి అనర్హతే (తీతుకు 3:2). పౌలు తిమోతికి ఉపదేశిస్తూ - విశ్వాసభ్రష్టులైన హుమెనైయు, అలెక్సందు అనే వారిని గూర్చి చెపుతూ - "వీళ్లు దైవదూషణ చెయ్యకుండా నేర్చుకోవాలని వాళ్లను సైతానుకు అప్పగించాను" అని అంటాడు (1తిమోతి 1:20).

**దేవదూషణ :**

అంటే దేవుణ్ణి దూషించడం, తిట్టడం ఇది మరీ చెడ్డది, హానికరమైనది. దేవదూషణ మహానేరం. నీవు దేవుని (న్యాయాధిపతిని) నిందింపకూడదు. నీ ప్రజలలోని అధికారిని (పాలకుని) శపింపకూడదు (నిర్గమ 22:28). మూర్ఖురాలైన యోబు భార్య తన భర్త బాధలో, మరణవేదనలో ఉన్నప్పుడు తప్పుడు సలహా ఇచ్చింది. ఏమంటే - "దేవుని దూషించి చచ్చిపో" అంది. ఈనాడు చీటికి మాటికి ప్రతీదానికి దేవుళ్లను తిట్టిపోస్తున్నారు. దేవుణ్ణి నిందిస్తున్నారు, ఆయనను తప్పుపడుతున్నారు. ఇట్టివని మానుకోవాలి.

**6. తల్లిదండ్రులకు అవిధేయులు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును ఏలయనగా - మనుష్యులు తల్లిదండ్రులకవిధేయులు".

'పిల్లలారా... మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి, ఇది ధర్మం' (ఎఫెస్సి 6:1).

పిల్లలు తమ పుట్టుకకు కారకులైన తల్లిదండ్రులను గౌరవించడమే కాకుండా వారికి లోబడి ఉండాలనే నియమమును గూర్చి అంతటా అందరూ చెప్పేదే. శాస్త్రము కూడా అదే చెప్పుతుంది. 'విధేయులై యుండుడి' అనేది 'ఆజ్ఞ'గా చెప్పబడింది. ఆ వాగ్దానమేమంటే - "నీకు మేలు కలుగునట్లు నీ తల్లిని తండ్రిని సన్మానించుము అప్పుడు నీవు దీర్ఘాయుష్మంతుడవగుదువు (ఎఫెస్సీ 6:23).

ఇట్టి ధర్మానికి, నియమానికి విరుద్ధంగా నేటి పిల్లలు అవిధేయులుగా మారుతున్నారు. పిల్లల 'అవిధేయత' పెద్ద సమస్యగా తయారయింది. వినయం తగ్గిపోతుంది. తిరగబడడం, ఎదిరించడం, ప్రశ్నించడం ఎక్కువవుతుంది. విధేయతకు దొరికే ప్రతిఫలం అవిధేయత వలన దక్కకుండా పోతుంది.

పిల్లలు ఎంత పెద్దవారైన, తల్లిదండ్రులు ఎంత కొద్దివారైనా తమ తల్లిదండ్రులను వినయవిధేయతలతో గౌరవించాలి. ప్రస్తుతం సమాజములో "పిల్లల అవిధేయత" పెద్దలకు తలనొప్పిగా ఉంది. సమాజ రుగ్మతలలో ఇది కూడా ఒకటి.

**7.కృతజ్ఞత లేని వారు :**

అంత్యదినములలో అపాయకరమైన కాలము వచ్చును. ఏలయనగా - "మనుష్యులు కృతజ్ఞత లేనివారు."

అపాయకర కాలాలకు కారణాలు చెపుతూ ఆ చిట్టాలో కృతఘ్నత (కృతజ్ఞత లేకపోవడం) ఒక కారణంగా చూపబడింది. ఒకరు చూపిన ప్రేమకు , చేసిన మేలుకు ప్రతిగా అట్టివారి ఎడల 'కృతజ్ఞత' చూపడం, తెలపడం ఓ మంచి లక్షణం. ఇది సహజ లక్షణం కావాలి.

కృతజ్ఞతలేని వారి గూర్చి సామెతలలో యిలా చెప్పారు. 'ఏరు దాటాక తెప్ప తగలేయడం', 'తిన్నింటి వాసాలను లెక్కపెట్టడం', 'రొమ్ము పాలు తాగి రొమ్ముపై గుద్దడం' ఈ పని దారుణం గదా! కృతజ్ఞత లేకపోవడం పెద్దలోపమే. ఇది అంత్యకాలం లక్షణంగా ఇందులో చెప్పబడింది. దేవుని యెడలను, మేలుచేసిన మానవుల యెడలను కృతజ్ఞత కలిగి యుండునట్లు చూచుకోవాలి.

బాగుపడిన 10 మందిలో 9 మంది తిరిగి వచ్చి కృతజ్ఞత చెప్పకపోవడం చూచి తిరిగి వచ్చిన ఒకనిని యేసు యిలా ప్రశ్నించినాడు. "ఆ తొమ్మండుగురు ఎక్కడ? ఆ ఒక్కడు తనకు స్వస్థత కలుగుట చూచి ..దేవుని మహిమపరచుచు తిరిగి వచ్చి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచూ ఆయన పాదముల యొద్ద సాగిలపడెను (లూకా 17:15-17).

జీవించుటకు కావలసిన గాలి, నీరు, వేడి, వెలుతురు, ఊపిరి, పాడి, పంట దయచేయుచున్న దేవునిని ఎరుగక కొందరు, ఎరిగియు కొందరు ఆయనను స్తుతించుట లేదు, కృతజ్ఞతలు చెప్పడం లేదు (రోమా 1:21). "కృతఘ్నతను దేవుడు నేరంగా చూస్తాడు". అది కూడా కీడుకు కారణంగా ఉంటుంది. మేలుకొని కృతజ్ఞతలేనివారం కాకపోవుదము గాక!

**8. అపవిత్రులు :**

"అంత్యదినములలో అపాయకరమైనకాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు అపవిత్రులు"

'పవిత్రత' దేవుని లక్షణం. అదే భక్తుని లక్ష్యం కావాలి. పవిత్రతను అందరూ ప్రేమిస్తారు. అందరూ కోరుకుంటారు గాని అందరూ పవిత్రులు కారు. పవిత్రులగుటకే అందరి ప్రయత్నం అయినా పవిత్రత అనేకులకు ఆమడదూరంలో ఉంటుంది, కాదు ఉంచుతున్నారు.

"పవిత్రత లేకుండా ఎవరూ ప్రభువుని (దేవునిని) చూడరు" అని వేదం చెబుతుంది. దేవుడు నీతిని ప్రేమిస్తాడు, దుర్నీతిని ద్వేషిస్తాడు. నీతి న్యాయాలను అందరూ అభినందిస్తారు గాని వీటిని అనుసరించరు. పవిత్రతకు వ్యతిరేకపదం పాపం, చెడుతనం, దుష్టత్వం మిత్రులను విడదీసేది అపవిత్రత - చీకటి రాత్రులలోనికి నెట్టేది అపవిత్రత. దేవుణ్ణి మనకు దూరం చేసేది అపవిత్రత, నానా రోగాలు తెచ్చి పెట్టేది అపవిత్రత. అపవిత్రమైన పొత్తులు, అక్రమ సంబంధాలు, అన్యాయ వ్యాపారాలు, కపట ప్రవర్తనలే వర్ధిల్లుతున్నాయి. లోకమంతా చెడిపోయింది. పవిత్రుడు లేడు ఒక్కడైనా లేడు, ఎక్కడైనా లేడు.

"దేవుడు నరులను యదార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములను కల్పించుకొనియున్నారు" (ప్రసంగి 7:29). ఈనాడు అనేకులు అవినీతికి వ్యతిరేకముగా పోరాటాలు చేస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. అయినా ఎక్కడిదక్కడే. "అపవిత్రులు" అంటే చెడిపోయినవారు, నీతి తప్పినవారు, నేతల తలరాతలు మార్చేస్తున్నది వారిరోత గదా!

మన సమాజమును, సంఘమును, సంస్కృతిని పాడు చేస్తున్నది, వాడిపోజేస్తున్నది, ఓడిస్తున్నది, అపవిత్రత. మన మధ్య జరుగుచున్న అపాయాలకు, ప్రమాదాలకు, నేరాలకు, ఘోరాలకు, అవినీతి, అన్యాయమే కారణం. దేవుని కోపానికి మన పాపం కారణం. చెడుతనం మానాలి, పవిత్రత కోరాలి. పవిత్ర పరుచు క్రీస్తురక్తము నందు జీవిత వస్త్రాన్ని ముంచాలి.

**9. అనురాగరహితులు :**

"అంత్యదినములలో అపాయకరమైనకాలములు వచ్చును. ఏలయనగా - ''మనుష్యులు అనురాగ రహితులు, సహజత్వంలేనివారు".

'అనురాగం అంటే అభిమానం, ప్రేమ, జాలి. అనురాగరహితం ప్రేమలేనివారు, కనికరము చూపనివారు. "ప్రేమ రాహిత్యం" ప్రేమలేనితనం, అంత్యదినాల లక్షణం. "అక్రమము విస్తరించుట వలన అనేకుల ప్రేమ చల్లారును" ప్రేమ చల్లబడిపోతుంది, చచ్చుబడిపోతుంది, తరిగిపోతుంది, దూరమవుతుంది. ప్రేమకు కరువు ఏర్పడుతుంది. మానవత్వం మంట కలిసిపోతుంది. దయాదాక్షిణ్యాలకు చోటుండదు. కూరత్వం, రాక్షసత్వం రాజ్యమేలుతుంది. నేటికాలంలో మనం కంటున్నది, వింటున్నది అదే. అనురాగం, జాలి లేకనే గదా నరహత్యలు, మానభంగాలు, కాల్చివేతలు, కూల్చివేతలు జరుగుచున్నవి. (తరువాయి 8వ పేజీలో)

## ఉపమానం

# సణుగుట

మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులును సంశయములను మాని సమస్తకార్యములను చేయుడి (ఫిలిప్పీ 2:14,15).

తుల్య కారులో వెళ్లు తున్నది. రోడ్డుపై ఒక అమ్మాయి నడుచుకొంటూ వెళ్లుతున్నది. ఎండ విపరీతముగా ఉంది. తుల్య సెల్ ఫోన్లో టెంపరేచర్ ఎంత ఉన్నదో అని చూసింది. 41 డిగ్రీలు ఉంది. ఎ.సి. కారులో వెళ్లు తున్న తుల్యకు ఎండలో నడుస్తున్న ఆమెను చూసి జాలివేసింది. అప్పటికే కారు 20 గజాలు ముందుకు వెళ్లి పోయింది.

తుల్య కారు ఆపి రియర్ వ్యూ మిర్రర్లో ఆమెను చూసింది. ఆమె కూని రాగం తీస్తూ వస్తున్నది. ఆమె దగ్గరకు రాగానే ఏమండీ! మీరు ఎక్కడికి వెళ్లాలి? మంచి ఎండలో నడచి వెళుతున్నారు" అని అడిగింది. ఆమె "నేను తణుకు వెళ్లాలి" అన్నది. తుల్య "నేను కూడ తణుకు వెళుతున్నాను. కారు ఎక్కండి" అన్నది. ఆమె కారు ఎక్కింది. తుల్య "ఎక్కడి నుండి వస్తున్నారు" అన్నది. ఆమె "రేలంగి నుండి" అన్నది.


తుల్య జి.పి.యస్.లో చూసింది. ఆమె అప్పటికే సుమారు 4 మైళ్ళు నడిచింది. ఇంత ఎండలో నడచుట నీకు బాధగా లేదా? పైగా ఏదో పాటపాడుకుంటూ సంతోషంగా వస్తున్నారు. ఏ పాట అది? అని అడిగింది. ఆమె "లెక్కించలేని స్తోత్రముల్ దేవా ఎల్లప్పుడు నే పాడెద" అనే పాట పాడుకొంటున్నాను. 1986లో గోదావరి వరదలు వచ్చి మా ఊరంతా మునిగిపోయింది. మా ఇల్లు మునిగి పోయింది. నేను ఒక మామిడి చెట్టు ఎక్కి రెండు రోజుల పాటు ఆ చెట్టుపైనే ఉన్నాను. క్రిందకు దిగుటకు వీలు లేదు. అప్పుడు ప్రార్థన చేసుకొన్నాను.

దేవా! నన్ను ఇప్పుడు రక్షిస్తే ఇంకేప్పుడూ సణగను. ఎటువంటి కష్టము వచ్చినా విసుక్కోను. మిమ్మల్ని ఎప్పుడూ స్తుతిస్తూ ఉంటాను అని తీర్మానం చేసుకొన్నాను. అప్పుడు గవర్నమెంటు వారు పంపిన పడవ వచ్చింది. వారు నన్ను దింపి క్షేమంగా సహాయక కేంద్రానికి తరలించారు. ఇక ఎన్నడూ సణగ కూడదు అని ఆరోజు గట్టిగా నిర్ణయించు కొన్నాను. అప్పటి నుండి నేటి వరకు సణగలేదు. నేను అర్జంటుగా తణుకు వెళ్లాలి. నా వద్ద బస్ చార్జీలు లేవు. ఎనిమిది మైళ్ళు నేను నడవ గలను. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా నన్ను అసలు బాధించదు. అందుకే కాలి నడకన బయలు దేరాను" అన్నది.

తుల్య ఆశ్చర్యపోతూ "నిజంగా ఎండ ఎక్కువగా ఉన్నది. ఈ ఎండలో నాలుగు మైళ్ళు నడిచారు. చాల ఆశ్చర్యంగా ఉన్నది మీరు ఎక్కడ దిగాలో చెప్పండి అక్కడే దింపుతాను" అన్నది.

ఆమె "నేను గవర్నమెంటు ఆసుపత్రి వద్ద దిగాలి" అన్నది. తుల్య కారును ఆసుపత్రి వద్ద ఆపింది. పర్సు తీసి 500 రూపాయలు ఇస్తూ "నా పేరు తుల్య. నా గురించి ప్రార్థన చేయండి" అన్నది.

ఆమె ఆ నోటును తీసుకోకుండా "వద్దండీ! పెద్ద మనస్సుతో కారు ఎక్కించుకొన్నారు. చాల వందనాలు. మీ పేరు మర్చిపోయేలా లేదు. రోజూ జ్ఞాపకం పెట్టుకొని ప్రార్థన చేస్తాను" అన్నది. తుల్య కన్నీరు తుడుచు కొంటూ "దేవా! సణగకుండా ఉండే అటువంటి శక్తి నాకు కూడ ఇవ్వండి" అని ప్రార్థించింది. - **డా॥పి.బి.మనోహర్, 98483 63638**





నీ జీవితంలో జరుగుచున్న ప్రతి విషయానికి భయపడడం మానేసినప్పుడే నీ జీవితంలో అభివృద్ధి ప్రారంభమౌతుంది. ప్రతికూల పరిస్థితులకు అతి తీవ్రంగా దిగులు చెందడం ఆపేసినప్పుడే నీ గమ్యం దిశగా పయనం కొనసాగుతుంది. ప్రతికూలతలు, నిందలు, ఛీత్కారాలు ఎదుర్కోని వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. కొందరు వాటిని చూసి తమ విజయాన్ని వారే కాదనుకుంటారు. కొందరు వాటినే విజయ సోపానాలుగా మార్చుకుంటారు. ఎర్రసముద్రం దగ్గర దేవుని ప్రజలకు చెప్పబడిన విషయాలు రెండు. మీ దేవుడు మీకనుగ్రహిస్తున్న రక్షణను చూడండి. ఆ తదుపరి విశ్వాసంతో అడుగులు వేస్తూ ముందుకు సాగండి. ప్రియ మిత్రమా! ఎక్కడ ఆగిపోయావు? లే! నీ ప్రయాణాన్ని క్రీస్తునందు విశ్వాసంతో ప్రారంభించు. నీ విజయం నీదే!! - **డా॥జాన్‌వెస్లీ**

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక E - PAPER కొరకు మన వెబ్‌సైట్ QR CODE స్కాన్ చేసి చదువగలరు.

WWW.MAHIMASABDAM.COM



You crown the year with Your goodness,
and your paths drip with abundance
Psalms 65:11
April 21
HAPPY Birthday TO YOU
BIRTHDAY GIRL
Nithya Jesslyn
Dr.John Wesly, Mrs.Blessie Wesly
Dhanya Tryphosa, Prasastha Joanna




నా ప్రార్థన మందిరములో వారిని ఆనందింపజేసెదను. నా మందిరము సమస్త జనులకు ప్రార్థనమందిరమనబడును. యెషయా 56:7
CHRIST WORSHIP CENTRE
క్రైస్ట్ వర్షిప్ సెంటర్
పరలోకపు గవిని ఇదే
రాజమండ్రిలో బలమైన సంఘ ఉజ్జీవం
✓ మీరు జీవము గల దేవుని సంఘము కొరకు వెదకుచున్నారా?
✓ దేవుని వాక్యం ద్వారా బలపరచబడాలని కోరుచున్నారా?
✓ పరిశుద్ధాత్మ సంరక్షణలో క్రీస్తు దగ్గరగా జీవించాలని ఆశపడుచున్నారా?
✓ పాపపు సంకెళ్ళ నుండి, దురాత్మల నుండి విడుదల పొందాలని ఆశిస్తున్నారా?
✓ వ్యాధులు మరియు ఆర్థిక ఇబ్బందుల నుండి విడుదల కావాలి?
అయితే రండి!
క్రైస్ట్ వర్షిప్ & మిరాకిల్ సెంటర్ మీ కోసమే!
అపో॥ జోసఫ్ విజయకుమార్ గారు
క్రైస్ట్ వర్షిప్ సెంటర్ వ్యవస్థాపకులు
శ్రీమతి సత్య విజయకుమార్ గారు
ప్రతి ఆదివారం 7000 పైగా వచ్చి దీవింపబడుచున్నారు...
సెల్ : 9000 333 555, 9000 333 777
Website : www.johnwesly.com
శ్రీమతి బ్లెస్సీవెస్లీ గారు
Download App
JOHN WESLY
App Store
Google play
అంతర్జాతీయ సువార్తికులు
డా॥ జాన్‌వెస్లీ గారు
వాక్యం అందించి ప్రత్యేక ప్రార్థనలు చేసెదరు
ప్రేమతో ఆహ్వానిస్తున్నాం...
సుబ్బారావు నగర్, లాలాచెరువు - క్వారీ మార్కెట్ రోడ్డు, రాజమండ్రి - 5

● ప్రార్థన అనునది మనము ఉపయోగించుకోగలిగిన అత్యున్నతమైన శక్తి, దేవుని మనకనుగ్రహించిన అత్యున్నతమైన వరమది. ఆయన దాన్ని ప్రతి క్రైస్తవునికి అనుగ్రహించాడు. ఇందులోనూ ప్రజాస్వామ్యమున్నది; మన సంపద, సామాజిక స్థితిగతులు, విద్యాధికృతలు, సహజ సామర్థ్యాలు మరియు సంతరించుకొన్న స్వభావాల విషయములో మనలో భిన్నత్వముండవచ్చును; నేడు ప్రపంచములో పనిచేయుచున్న ఈ మహోత్తరశక్తిని వినియోగించు కొనుటలో మనమందరికీ సమాన అవకాశాలు కలదు. దేవుని యెడల సరియైన హృదయము గల సంఘములోని అతి స్వల్పమైన వ్యక్తి కూడా ఎంతో గొప్ప స్థానములో ఉన్న వారితో సమానముగా ప్రపంచ సావార్తీకరణకై ఈ శక్తిని వినియోగింపవచ్చును - **జాన్ ఆర్.మాట్**


Regd.No.19722

నీ పలువరుస కత్తెర వేయబడినవి - పరము 4:2

# రాఫా డెంటల్

RAPHA DENTAL

GENTLE & AFFORDABLE DENTISTRY



ఆధునికంగా పళ్ళు కట్టుట, రూట్ కెనాల్ థెరపీ, సర్జరీ, ఎత్తు పళ్ళు సరిచేయుట, డెంటల్ ఇంప్లాంట్, చిగుళ్ళ వ్యాధుల చికిత్స, కాస్మోటిక్ ట్రీట్‌మెంట్ మొదలగు చికిత్సలు చేయబడును

**Dr.CHITRA CHUGANI** MDS
Periodontist & Implantologist

అందుబాటు ధరలో చికిత్స చేయబడును

**రాఫా డెంటల్,** డోర్.నెం.27-1-5, దాసరి ఆఫ్టీషియన్స్ ప్రక్కన, నందం గనిరాజు సెంటర్, **రాజమండ్రి,** సెల్ : **9000 136 977**

ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను - హగ్గయి 2:19

# బిషప్ జోసఫ్స్ చర్చ్

www.bibleplacechurch.org
bibleplacerjy@gmail.com



Bible Place Church
Follow us :
YouTube

బైబిల్ ప్లేస్
రాజమహేంద్రవరం
తూ॥గో॥జిల్లా - 533103

ఆరాధన కార్యక్రమములు
ఆదివారం
ఉ॥ 9.30 ని॥లకు
ఆరాధన
శుక్రవారం
మ॥ 12 గం॥లకు
ఉపవాస ప్రార్థన

దైవజనులు
పాస్టర్ సోని సునంద్ దేవరపల్లి & ఫ్యామిలీ
B.Sc., B.Ed., B.D., D.D

ప్రార్థన అవసరతలకు 95025 16403

# బైబిలు భౌగోళిక పటములు

క్రైస్తవుడగు ప్రతి వ్యక్తి తప్పక తెలుసుకోవలసిన పటములు

వెల
రూ॥ 150/-




**ఎస్.విజయ ప్రకాష్** సువార్తికులు
డోర్.నెం.58-24-22, సంజీవయ్యనగర్, రాజమండ్రి - 5,
సెల్:93469 52065, 99631 26364

ఫోన్ పే & గూగుల్ పే : 70320 87752 | బుక్స్ రిజిస్టర్ పోస్టులో పంపబడును

# పావురస్వరం టి.వి. కార్యక్రమములు

శుభవార్త ఛానల్‌లో ప్రతి మంగళవారం ఉ॥ 7.30 ని॥లకు
నిరీక్షణ ఛానల్‌లో ప్రతి సోమవారం సా॥ 4.30 ని॥లకు
కాంతి ఛానల్‌లో ప్రతి శుక్రవారం రా॥ 8.30 ని॥లకు
కాంతి ఛానల్‌లో ప్రతి ఆదివారం రా॥ 8.30 ని॥లవరకు
ప్రతి ఆదివారం ఉ॥ 10.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు మొదటి ఆరాధన
ప్రతి ఆదివారం రాత్రి 7 గం॥ల నుండి 9.30 గం॥ల వరకు రెండవ ఆరాధన
ఎ.పి.ప్రేయర్‌టవర్‌లో ఆరాధన జరుగును. మీకు వీలు అయితే ఒక్కసారి రండి.



**బ్రదర్ విశ్వం గారు,**
పసువుల ఆసుపత్రి ఎదురుగా, కోర్లమ్మపేట,
రాజమండ్రి, సెల్ : 9848571523

# HOUSE FOR SALE



- Measurements size : 24x50
- Direction : WEST FACING
- Layout : DTCP LAYOUT
- Road : 40 FEET ROAD
- 3kms near to MORAMPUDI FLYOVER, RAJAHMUNDRY
- Walkable distance from BUILDING TO MAIN ROAD
- Location : PITLAVANI CHERUVU, MORAMPUDI, RAJAHMUNDRY

More Information
Bro.APPANNABABU
Cell : 94404 57779



ఆయన మీతో చెప్పునది చేయుడి యోహాను 2:5
దేవుడు ఫాధర్ యం.దేవదాసు అయ్యగారికి బైలుపరచిన బైబిలు మిషను
వ్యవస్థాపకులు
సెయింట్ ఫాధర్. యం.దేవదాసు అయ్యగారి జన్మస్థలం

## బైబిలు మిషను, జేగురుపాడు



సండే స్కూల్
ప్రతి ఆదివారం ఉదయం 7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
ప్రతి ఆదివారం ఆరాధన
సమయం 10.00 గం॥ల నుండి 1.00 గం॥ వరకు
సోమవారం స్వస్థతశాల
ఉదయం 10.00 గం॥ల నుండి 3.00 గం॥లవరకు
మంగళవారం ఉజ్జీవన ప్రార్థనలు
సాయంత్రం 7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
శుక్రవారం సన్నిధి
ఉదయం 11.00 & సాయంత్రం 7.00 గం॥లకు
ఉపవాస ప్రార్థనలు ప్రతి నెల రెండవ శనివారం
ఉదయం 10.00 గం॥ల నుండి 3.00 గం॥ల వరకు

సెల్: 9491641679

# ధవళవర్ణుడు అపొస్తలిక్ చర్చ్

కన్నీటి ప్రార్థనలు | ఆత్మీయ గీతాలు
శక్తివంతమైన స్తుతి ఆరాధన | ఉన్నతమైన ఉపదేశం

ఆదివారం ఉ॥ 6 గం॥లకు ఆరాధన
సుబ్బారావునగర్, క్వారీమార్కెట్, రాజమండ్రి
ఆదివారం ఉ॥ 8.30 ని॥లకు ఆరాధన
బాలాజీపేట, బొమ్మూరు, రాజమండ్రి
ఆదివారం ఉ॥ 11.30 ని॥లకు ఆరాధన
కడియం, కడియం మండలం



పాస్టర్ విజయబాబు
సెల్ : 99129 17228

నీ వాక్యము నా పాదములకు దీపము - కీర్తనలు 119:105

# వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్



వివిధ భాషలలో బైబిళ్ళు, స్టడీ బైబిళ్ళు, వ్యాఖ్యానాలు,
చరిత్ర పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు,
పాటల పుస్తకాలు, గోడ వాక్యాలు,
గిఫ్ట్ ఆర్టికల్స్ మొదలగునవి అమ్మబడును
వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
బైపాస్ రోడ్, రాజమండ్రి - 3. సెల్ : 99892 79403

దైవ సందేశాలు, రాష్ట్ర వ్యాప్తంగా జరుగు క్రైస్తవ సభల సమాచారం, చరిత్ర, సైన్స్‌తో కూడిన వాస్తవ సంఘటనలు, ప్రపంచ వ్యాప్త క్రైస్తవ వార్తా సమాచారం, అద్భుత సాక్ష్యములు, మిషనరీల జీవిత చరిత్ర, ఉపమానములు, ఇంకా అనేక ఆధ్యాత్మిక రచనలతో వెలువడుతున్న.....

**మహిమ శబ్దం** ఆధ్యాత్మిక వారపత్రిక
వివరాలకు : 9959917910, 9390209376
www.mahimasabdam.com.
mahimasabdam.tv@gmail.com

## పండుగలా జరిగిన

# బెంటిక్, యాష ల పరిశుద్ధ వివాహము



బైబిలు మిషను ప్రెసిడెంట్, కెతెడ్రల్, గోల్డెన్ జూబిలీ చర్చ్, స్వస్థతశాల అధినేత
బిషప్ డా॥ ఎన్.విజయరాజు గారు, శ్రీమతి డా॥ఎన్.ఉషారాణి గార్ల దంపతుల చిన్న కుమారుడు


**రెవ.ఎన్.విలియం బెంటిక్ గారు, డాక్టర్ యాషరాణి గార్ల**

వివాహము **ది.10-4-2024**, బుధవారము బైబిలు మిషను స్వస్థతశాల, శానిటోరియం నందు కన్నుల పండుగలా ప్రభువు జరిగించారు.

బైబిలు మిషను అధికారులైన వైస్ ప్రెసిడెంట్ రెవ.డా॥డి.షాలేము రాజు గారు, సెక్రెటరీ రెవ.డా॥పి.జె.సుధాకర్ గారు, జా॥సెక్రెటరీ రెవ.డి.సువర్ణరాజు గారు మరియు గవర్నింగ్ బాడీ మెంబర్లు, పీస్ కమిటీ మరియు అనేక మంది యాజకులు పాల్గొనిన ఈ వివాహములో బిషప్ డా॥నక్కా జాన్ ఎస్.డి.రాజు గారు ICM ఏలూరు రిజిష్టారుగా, బిషప్ డా॥ఎ.థామస్ గారు దహించు అగ్ని మినిస్ట్రీస్, రెవ.డా॥కె.సుధీర్ కుమార్ గారు బ్రదరన్ చర్చ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి జె.సి.ఎన్.ఎమ్.అధినేత దైవజనులు కె.శ్యామ్ కిషోర్ గారు లైవ్ ద్వారా శుభములు అందించారు.

బంధువులు, మిత్రులు, అభిమానులు, విశ్వాసులతో పాటు, దేశ విదేశముల నుండి వచ్చిన వారితో స్వస్థతశాల ప్రాంగణము జనంతో నిండిపోయినది. వచ్చిన వారందరికి బిషప్ గారి కుటుంబము చక్కని ఏర్పాట్లు, ఘనమైన విందు ఏర్పాటు చేయగా, పెద్ద కుమారుడు రెవ.డా॥ఎన్.సిమ్యోన్ సుదర్శన్ గారి పర్యవేక్షణలో సంఘపెద్దలు, యూత్‌వారు సహకారులుగా నిలువగా ప్రభువు పరిశుద్ధ వివాహమును ఘనముగా జరిగించారు.

# పండుగలా జరిగిన బెంటిక్, యాష ల పరిశుద్ధ వివాహము



















# ఆఖరి కాలపు ఆనవాళ్లు



(2వ పేజీ తరువాయి)

Without Natural Affection అంటే సహజమైన ప్రేమ లేకుండడం. ఒకవేళ అనురాగం, ప్రేమ, జాలి ఉన్నవి అనుకున్నా అవి సహజమైనవి కావు. కృత్రిమమైనవి, నకిలీవి. ప్రేమను నటిస్తున్నారు. ఈనాడు ప్రజలలో "సహజత్వం" కనబడుటలేదు. ప్రేమరాహిత్యం క్షేమరాహిత్యానికి దారితీస్తుంది. ప్రేమ పొరుగువానికి కీడు (హాని) చేయదు.

**10. అతిద్వేషులు :**

"అంత్యదినములలో అపాయకరమైనకాలములు వచ్చును. ఏలయనగా– మనుష్యులు "అతిద్వేషులు క్షమించలేని గుణం."

అతిగా ద్వేషించువారు. సాధించాలనుకొనేవారు. దీనినే మరొక తర్జుమాలో 'క్షమించలేని గుణం' అన్నారు. రాజీకి రాని రోషం, ద్వేషం దోషాలకు దారితీస్తుంది. కొందరు పగతో రగిలి పోతారు. పలుదేశాలు నాశనం కావడానికి వారి మధ్య ఉన్న ద్వేషాలే కారణం.

ద్వేషం! ద్వేషించబడిన వారికంటే ద్వేషించే వారికే కీడు, పాడు జరుగుతుంది. ద్వేషం అతి అయినపుడు మతిలేని మాటలు, పనులు చేస్తారు. ద్వేషం వలన ఆరోగ్యం చెడుతుంది, ఆలోచన గాడి తప్పుతుంది.

"అతి" గతి లేనివారిగా చేస్తుంది. 'అతి'ని అదుపు చేయకపోతే అపాయం, ఆపద ఆవరిస్తుంది. జనుల మధ్య ద్వేషం రాజ్యమేలుతుంది. ఒకరినొకరు హద్దుమీరి ద్వేషించు కోవడం, దూషించుకోవడం, విమర్శించుకోవడం, దుమ్మెత్తి పోయడం జరుగుతుంది. నేటి హత్యలకు, అపహరణలకు, ఫ్యాక్షనిజంకు, గ్రూపిజంలకు పగలే కారణాలు కావా?

'ద్వేషం' అంతమవ్వాలి సహనం, క్షమాపణ గుణాలు మన స్వంత మవ్వాలి, ద్వేషంతో ద్వేషాన్ని జయించలేం. ప్రేమ చేత పగను జయించవచ్చు. మేలుచేత కీడును జయించవచ్చు. దెబ్బకు దెబ్బ, జబ్బకు జబ్బ అంటే ఎవరికి సుఖం ఉండదు. అందరూ అదే పంథాను అనుసరిస్తే ఎందరు శాంతిని పొందగలరు? జరుగుచున్న అపాయాలకు ఒక కారణం "ద్వేషం", 'పగ క్షమించలేని గుణం, సర్దుబాటుకు, రాజీకి ఇష్టపడకపోవడం. ఈ స్థితి ఎంతో కష్టాన్ని, నష్టాన్ని కలిగిస్తుంది.

**1. అపవాదకులు :**

అంత్యదినములలో అపాయకరమైనకాలములు వచ్చును ఏలయనగా – "మనుష్యులు అపవాదకులు, దూషకులు"

అపవాదులు వేసేవారు. పరులను నిందించేవారు, దూషించేవారు, నేరారోపణ చేసేవారు. తప్పు పట్టేవాళ్లు నిందించే లక్షణం అపాయాలకు, ప్రమాదాలకు దారితీస్తుందని ఇందులో చెప్పబడింది "అపవాదకులు" అంటే ఆధారం లేని నేరాలు. ఒకరు మనలను నిందిస్తే ఒప్పుకోం. ఇలాంటి వారి మీద మండిపడతాం, వారిపై దండెత్తుతాం. ఇలాగే మనం ఒకరిపై నిందలేస్తే అదే స్పందన వస్తుంది. నిందింపబడిన వారి ఆగ్రహాన్ని చవిచూడ వలసి వస్తుంది.

సాతానుకు 'అపవాది' అను బిరుదున్నది. సాతాను చెడ్డవాడు, అపవాదు వేయడం చెడ్డపని. చెడ్డవాడు చెడ్డపని చేస్తే అందులో ఆశ్చర్యమేమి ఉ ఒడదు. మంచివాళ్లనుకొనే వారు ఇతరులను, అపవాదులతో వంచిస్తుంటే అది మంచి ఎలా అవుతుంది.

మంచి చేసి నిందపాలైతే తొందర పడకూడదు. నిందించే ప్రతివానికి మన నీతిని రుజువు చేసుకోవాలని తాపత్రయ పడకూడదు. 'అపవాదు' అదొక 'పాదే' అయినపుడు అది వాడి, ఓడిపోతుంది. నిందించడమే కొందరికి ఆనందంగా ఉంటుంది. అయితే అది వారి అభివృద్ధికి, ఆశీర్వాదానికి అవరోధమని తెలుసుకోవాలి.

నీతినిమిత్తం, క్రీస్తు నిమిత్తం మీరు నిందపాలైన ఎడల – మీరు ధన్యులు (1పేతురు 4:14) యేసయ్యా యిలా అన్నాడు – "నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి, హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాట లెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి, ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును" (మత్తయి 5:11,12). అపవాదకులు కావద్దు. అపవాదికి చుట్టం కావచ్చు, అపాయాన్ని కొని తెచ్చుకోవద్దు.

**12. అజితేంద్రియులు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా – "మనుష్యులు ఇంద్రియ నిగ్రహము లేనివారుకావడం".

ఇంద్రియ నిగ్రహము లేకపోవడం. మనోనిగ్రహము లేకుండుట – నిగ్రహము కోల్పోవుట. అదుపు తప్పి ప్రవర్తించుట. ఇంద్రియ నిగ్రహము లేకపోవుట. తమపై తమ కోర్కెలపై, తమ ఆవేశకావేశాలపై పట్టు, అదుపు లేకపోవడం వలన ఎన్నో అపాయాలు జరుగుచున్నవి. అందరిపై, అన్నిటిపై అదుపు సాధించాలని, తమ చెప్పు చేతల్లో ఉంచుకోవాలని తెగ ఆరాటపడతారు, గాని తమపై పట్టు కోల్పోతారు. తమను కంట్రోల్ చేసుకోలేని వారు ఇతరులను కంట్రోల్‌లో ఉంచలేరు. నిగ్రహము కోల్పోతే ఆగ్రహము వెల్లుబికి ఉగ్రతకు లోనవుతారు. ఆ రీతిగా అపాయాలను ఆహ్వానిస్తారు.

"ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేనివాడను అంతే" (సామెతలు 26:28).

భక్త పౌలు ఈ విషయంలో చెప్పే దానిని గమనించండి. "నా శరీరమును నలుగగొట్టి దానిని లోపరచుకొనుచున్నాను" (1కొరింథీ 9:27). మన శరీరము, ఇచ్చలు, ఆవేశాలు అంత సుళువుగా మన మాట వినవు. మనకు లోబడవు – మనలనే లొంగదీసుకోవాలని, వాటి మాటే వినాలనుకొంటాయి. అందుకని వీటిపై మనది పై చేయి కావాలంటే కొంత శ్రద్ధ, శ్రమ తీసుకోవాలి. 'ఆశలు' అదుపులేని గుర్రాల వంటివంటారు. వాటికి కళ్లెం వెయ్యాలి. శరీరానికి, మనసుకు, కోరికకు కొంత శిక్షణ ఇవ్వాలి. శరీరమును దాని యిచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేయాలి (గలతీ 5:24).

ప్రత్యేకముగా కామకోరికల విషయంలో నిగ్రహము కోల్పోయి, మానవత్వం మరచి రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు. కౄరమైన అడవి మృగాల్లాగా, మగాళ్లు కొందరు ప్రవర్తించడం నేటి సమాజానికి పెద్ద ప్రమాదంగా మారింది. అదుపులేని కామవికార ప్రవర్తన వలన ఎందరి జీవితాలో బుగ్గిపాలవుతున్నాయి. అందుకు కారకులైన వారుకూడా ఘోరశిక్షకు, అశాంతికి లోనై కష్టాలపాలవుతున్నారు (సామెతలు 25:28).

**13. క్రూరులు (నిర్దయులు,కఠినులు) :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా – "మనుష్యులు క్రూరులు"

క్రూర జంతువులను ఎరుగుదుము. అవి అడవిలో మనుషులకు దూరంగా ఉండేవి. మనుషులలో 'శూరులు'ండ వచ్చుగాని వారు క్రూరులైతే కాలం ఎలా ఉంటుంది? మనుషుని మనుగడ ఏమవుతుంది? జీవిత భాగస్వామి వ్యక్తిత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ నిందవేయడం "క్రూరత్వానికి పరాకాష్ట అని, అత్యంత హేయమని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది".

ఈ మధ్యకాలంలో కరత్వం పడగ విప్పి ఆడుతుంది. సమాజాన్ని ఏలుతుంది. రౌడీయిజం, ఫ్యాక్ష నిజం, ఉగ్రవాదం, రేసిజం మొదలగు అనేక పేళ్లతో అనేక రూపాలలో కౄరత్వం కనబడుతుంది.

క్రూరులు అంటే 'పశుప్రాయులు' క్రూరులు అనే పదానికి "పశు ప్రాయులు" అనే పదం (మాట) పలుసార్లు వాడబడింది. 'పశుప్రాయులు' అంటే (జంతువుతో సమానము) బుద్ధిలేని జాలిలేని క్రూర స్వభావం పశు వులది. నీవు మనిషివా? పశువువా? అని ఛీద రించుకుంటారు.

కాలం ప్రమాదకరంగా మారడానికి కారణం మనుషులు పశువులను పోలి క్రూరంగా మారడం. మూర్ఖులు, పశుప్రాయులు క్రూరులు నశిస్తారు (కీర్తనలు 49:10). దేవుని దొడ్డకార్యాలను పశుప్రాయులు గ్రహించరు (కీర్తనలు 92:5). జనులేమి, కాపరులేమి క్రూరులుగా మారారు (యిర్మీయా 10:8,21; యెహెజ్కేలు 34:2–4).

నేటి నేరాలలో క్రూరత్వం మొదటి కారణంగా ఉంటుంది. హిట్లర్ పతనానికి క్రూరత్వమే కారణం. గాంధీజీ ఘనతకు సాధుత్వమే కారణం. "నక్కలైనను చన్నిచ్చి తమ పిల్లలకు పాలిచ్చును, నా జనుల కుమారి యెడారిలోని ఉష్ట్ర పక్షుల వలే క్రూరురాలాయెను (విలాప 4:3). కన్న పిల్లలను, కాలువల్లో పారవేయుచున్నారు. పాలిచ్చి, లాలించి పెంచవలసిన తల్లులు తమ పిల్లలను పెంటకుప్పలలో వదిలేస్తున్నారు. కొందరు వ్యభిచార గృహాలకు అమ్మేస్తున్నారు. ఇట్టిచర్యలు ఎంత క్రూరం, ఎంత ఘోరం. ఈర్ష్య (పగ) పాతాళమంత కఠోరమైనది (ప్రసంగి 8:6). రౌడీయిజం, ఫ్యాక్షనిజం, పరువు హత్యలు, కిడ్నాప్ ఇవన్నీ క్రూరత్వానికి మారుపేరులే కదా! క్రూరుల వేరులు పాతాళములో ఉన్నవి. నాశనమే వారి అంతం.

**14. సజ్జన ద్వేషులు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును ఏలయనగా – "మనషులు సజ్జనద్వేషులు"

సజ్జన ద్వేషులు అంటే ద్వేషించే వారు, మంచిని అసహ్యించు కొనేవారు, తిరస్కరించువారు. ఇదొక అంత్యకాలపు లక్షణం. సత్పురుషులను సత్కరించకపోవడం, అంగీకరించకపోవడం, దుష్టులను యిష్ట పడడం కొందరి లక్షణం. తిరస్కారం కొందరు ఉత్తములకిచ్చే పురస్కారం. సత్ పురుషులకు సత్కారం దొరకడం అరుదు. వీధి రౌడీలకు, వీధి మొగలో వారి విగ్రహాలను ఆవిష్కరిస్తున్నారు. హంతకులకు స్థూపాలు కట్టి గౌరవిస్తున్నారు. 'నీతిమంతుడైన యేసు స్వామిని సిలువ వేయించారు. బందిపోటు దొంగైన బరబ్బాను జైలు నుండి విడిపించుకుపోయారు ఆనాటి యూదా పెద్దలు. 'పెద్ద' గా ఉండాలనుకొనేవాడు 'సజ్జన ప్రియుడు'. అయ్యుండాలనే ఒక నియమముంది.

**15. ద్రోహులు :**

అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు ద్రోహులు"

వినాశకాలానికి ముందు పుట్టే మరొక విపరీత బుద్ధి ద్రోహం. ద్రోహం అంటే అపకారం తలపెట్టడం. నమ్మిన వారిని పగవారికి అమ్మేయడం. నమ్మించి గొంతు కోయడం. ఈ దినాలలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్థం కావడంలేదు. నమ్మకస్తుల్లానే కనబడతారు గాని వెనుక గోతులు తీస్తారు. నష్టం ద్రోహికే గాని మోసపోయినవానికి కాదు. "ద్రోహం" అంత్యకాల లక్షణం. ఈ లక్షణమే అనేకుల శిక్షకు కారణం.

యేసు ప్రభువు 12 మంది శిష్యులలో ఒకడ ఇస్కరియోతు యూదా అనువాడు. గురువు యొద్ద ట్రెజరర్‌గా పనిచేసినవాడు. బీదల పెన్నిధిగా యేసు సన్నిధిలో నటించిన వాడితడు. అవకాశం వచ్చినపుడు గురువును అప్పగించడానికి 30 వెండి నాణెములకు ఒప్పందం కుదుర్చుకొని శత్రువులకు యేసుని అప్పగించేసాడు. దాంతో 'ద్రోహి' అనే పెద్ద బిరుదును సంపాదించుకొన్నాడు. దీనివలన నెమ్మది పోగొట్టు కున్నాడు. చివరికి కుక్క చావు చచ్చాడు. భర్త భార్యకు ద్రోహము చేయుచున్నారు. వారు త్రోవ తప్పి పర పరుషులతో, పర స్త్రీలతో పోవుట వలన ఒకరి కొకరు ద్రోహము చేసుకొనుచున్నారు. ఇది హేయమైనది, నాశనకరమైనది (సంఖ్యా 5:12). తాము చేసిన ద్రోహము వారి నెత్తిమీదికి వస్తుందని మరిచిపోరాదు (న్యాయా 9:56). కుట్ర, కుతంత్రం నేటికాలపు లక్షణంగా కనిపిస్తుంది. 'ద్రోహం' అనే ఈ దోషం, వేషం నుండి మనం బయట పడాలి. మోసగించు వాళు మోసపోవడం తథ్యం."

**16. మూరలు :**

"అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా "మనుష్యులు మూర్ఖులు"

తల బిరుసు తనం – తలతిక్క టెంపరితనం అనే లక్షణం ప్రమాదాలకు, అపాయాలకు, నాశనానికి కారణం అవుతున్నవి. ఎంత చెప్పినా వినని, ఎవరు చెప్పినా వినని మూర్ఖ స్వభావులు వీరు. ఈ బుద్ధి వలన యుద్ధాలు కలుగును గాని వృద్ధి కలుగదు. ఎవరి మాట వినరు, అందరూ వారిమాట వినాలంటారు. అదే పెద్ద తంటా. అదే తుంటరితనం, దురుసుతనం, లెక్కచేయక పోవడం వీరి హక్కుగా భావిస్తారు. మూర్ఖత వలన గాయాలు కలుగును (కీర్తనలు 38:5). మూర్ఖత ఒకని ప్రవర్తనను తారుమారు చేయును (సామెతలు 19:2). మూర్ఖత్వం దుష్ట మనసులో నుండి పుడుతుంది (యిర్మీయా 3:17). మొండితనం, మోటుతనం 'చేటు' తెస్తుంది. నాబాలు అనేవాడు తనకు మేలు చేసిన దావీదు పట్ల మూర్ఖంగా మాట్లాడాడు, మొండిగా వ్యవహరించాడు. దానికి పర్యవసానంగా అతని ఇంటిని సర్వనాశనం చేయుటకు దావీదు సంకల్పించాడు. అట్టి సమయాన తెలివిగల అబీగయీలు (నాబాలు భార్య) దావీదుకు ఎదురు వెళ్లి యిలా మనవి చేసింది" దుష్టుడైన ఈ నాబాలును లక్ష్యపెట్టవచ్చు, అతని పేరు అతని గుణమును సూచించుచున్నది, అతని పేరు నాబాలు, మోటుతనం అతని గుణం అని చెప్పి ఆ తప్పును క్షమించమని ముప్పు నుండి తప్పించమని ప్రాధేయ పడింది. కొందరు కంటికి నాజూకుగా కనబడతారు, పెద్దమనుషులుగా చలామణి అవుతారు, పెద్ద పెద్ద పదవుల్లో ఉంటారు. గాని వారి మాటలు, చేతలు మూర్ఖత్వాన్ని వెల్లడిస్తాయి. మిన్ను విరిగి మీద పడుతుంటే, గాయపరుస్తుంటే, అది అపాయకరం కాక ఉపాయం, ఉపకారం అవుతుందా?

**17. గర్వాంధులు :**

అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును ఏలయనగా – "మనష్యులు గర్వాంధులు"

వీరు మామూలు 'అంధులు' కారు గర్వాంధులు. అనగా 'గర్వం' వలన అంధులవలె మారినవారు. కన్ను మిన్ను కానకుండా తమ గర్వాన్నే దన్నుగా చేసుకొని ఎదుటివారిని మన్ను కరిపించడానికి చూస్తారు వీరు. గర్వ వీరిని కప్పేసినందువల్ల ధర్మం వీరికి కనిపించదు. 'గర్వం' వలన సర్వం కోల్పోయే ప్రమాదముంది. గర్వం అనే గుర్రంపై స్వారీ చేసేవాడు నాశనమనే గోతిలో తప్పక పడిపోతాడు. గర్వానికి కారణాలు ఎన్నో ఉంటాయి. ఎన్నో రీతులుగా కొందరు గర్విస్తారు. అందాన్ని బట్టి, అందలం (పదవి)ని బట్టి, ఆస్తిని బట్టి కొందరు గర్విస్తారు. కుల గర్వం, ధన గర్వం మనుషులను చెరిపేస్తున్నవి. నాశనానికి ముందు గర్వం నడుస్తుంది ఘనతకు ముందు వినయముంటుంది. కొందరికి 'గర్వం' (మెడలో గొలుసు, ఆభరణం, కంఠహారం) వలే ఉంటుంది (కీర్తనలు 73:6). ఎవని గర్వం వానిని తగ్గిస్తుంది (సామెతలు 29:23).

(తరువాయి 9వ పేజీలో)

# ఆఖరి కాలపు ఆనవాళ్లు



(8వ పేజీ తరువాయి)

దోచుకొనుట చేత గర్వపడరాదు (కీర్తనలు 62:10). ఒకరిని కొట్టుట వలన పడగొట్టుట వలన, చెరపట్టుట వలన గర్వపడకూడదు. కొందరు తాము చేయు అపకారమును బట్టి విధ్వంసను బట్టి, మహాత్ములను దూషించడమును బట్టి గర్వపడుతున్నారు. గర్వం మంచిది కాదు, ఎందులోను గర్వం మంచిది కాదు, ఎవరికీ మంచిది కాదు. దేవదూతలు సయితం గర్వించి చెడిపోయారు, పతనమైపోయారు. గనుక ప్రమాదకారియైన గర్వమును విడనాడితే ప్రశాంతంగా జీవించగలుగుతాం.

అహంకారం - తమ్మును తాము గొప్పగా, హెచ్చుగా భావించుకొని ఇతరులను తృణీకరిస్తారు. తామే అందరికంటే అధికులుగా తెలివైన వారిగా తలుస్తారు. ఇది కూడా ఆరోగ్యమైన లక్షణం కాదు. గర్వం నీపాలిట అగ్ని పర్వతం అవుతుంది. మానితే హాని తొలగుతుంది.

**18. సుఖమును అధికముగా ప్రేమించువారు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా - మనుష్యులు దేవుని కంటే సుఖమున ఎక్కువగా ప్రేమించడం."

"సుఖాసక్తి" అందరు సుఖమును కోరుకుంటారు. ఇందులో తప్పేమిలేదు. సుఖమును ఎక్కువగా ప్రేమించడం - కంటే ఎక్కువ "దేవుని కంటే ఎక్కువగా సుఖమును ప్రేమించడం వలన సుఖము దూరమవుతుంది. కష్టాల కడలిలోకి నెట్టబడతాం. కడవరి కాలంలో ప్రజలు దేవునిని ప్రేమించడం కంటే ఎక్కువగా సుఖమును, భోగమును ప్రేమిస్తారని చెప్పబడింది. గత దినాలలో చాలా మంది సుఖమెరగరు, కష్టాన్నే నమ్ముకొనేవారు. సుఖమనేది బహుకొద్దిమందే ఎరుగుదురు. సుఖమే సర్వంగా భావించేవారు. ఉద్యోగం చేస్తే కాలు మీద కాలు వేసుకొని హాయిగా బ్రతకొచ్చని అదే గొప్ప భాగ్యం, అదృష్టమని భావించేవారు. ప్రస్తుత కాలంలో అధికులు సుఖానికి అలవాటు పడి కష్టాన్ని అనారోగ్యాన్ని కొనితెచ్చుకొంటున్నారు. విశ్రాంతి అవసరమే గాని భోగం మంచిదికాదు. విశ్రాంతిలో ఆరోగ్యముంది, భోగంలో బాధలు మెండు. దేవుని కంటే దేనిని ఎక్కువగా ప్రేమించడం ప్రమాదమే. నేడు దేవునిని తక్కువగా తలంచడం, ప్రేమించడం, సేవించడం సుఖాన్ని (ఉద్యోగాన్ని ధనాన్ని, పదవిని, వ్యాపారాన్ని) అధికంగా ప్రేమించడం అంతటా కనబడుతుంది. జీవితంలో దైవానికి తొలి ప్రాధాన్యం ఇవ్వడం తక్కువేనంటున్నారు చాలా మంది యువకులు దేవుడు అక్కరలేని వ్యక్తిగా లెక్కలోలేని వానిగా కొందరి లెక్కలో ఉండడం లెక్కతప్పడమే అవుతుంది. క్షేమం క్షామంగా మారుతుంది. ప్రియుడా! దేవుని ఎడల నీ ప్రేమ ఎట్టిది? ...కంటే ఎక్కువా? ...కంటే తక్కువా? ఆయన నీకన్న ఎక్కువా? తక్కువా? (Let God be First and all Others be next) 'సీమోనూ, వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా? అని క్రీస్తు తన శిష్యుని ప్రశ్నించాడు. దేవున్ని అందరి వలే ప్రేమించడం కాదు, ప్రభువైన నీ దేవునికి మొక్కి ఆయనను "మాత్రమే సేవించవలెను. 'కంటే ఎక్కువ' ప్రేమించాలి, భయ పడాలి, నమ్ముకోవాలి. భోగమును ఎక్కువగా ప్రేమిస్తే 'రోగివవుతావు'. దేవునిని ఎక్కువగా ప్రేమిస్తే యోగివవుతావు, యోగ్యుడవవుతావు.

**19. పైకి 'భక్తి'లోనకుయుక్తి :**

"అంత్యదినాలలో అపాయకరమైన కాలములు వచ్చును ఏలయనగా - మనుష్యులు పైకి భక్తి గలవారై దేవుని శక్తిని ఎరుగని వారై యుండడం."

పైకి భక్తిగా కనబడడంలోన దాని శక్తి (గుణం) ఏమీ లేకపోవడం ఈ కాలపు ఒక లక్షణం. భక్తిపై యువతరానికి గల అభిప్రాయాలను యిలా చెప్పబడింది.

"గుడికి వెళ్తారు గాని పెద్దగా భక్తి లేదు. అర్చనలు చేస్తుంటారు గాని అంత ఆసక్తితో కాదు."

"భక్తి మాటెలా ఉన్నా సంప్రదాయాలను వదులుకోం."

"భగవంతునిపై అంతగా నమ్మకం లేనప్పుడు చర్చికి ఎందుకు వెళతారు అని అడిగితే అందరితో కలవటం కోసమని అంటారు."

"యువతరం భక్తిలో ఆధ్యాత్మికమైన గాఢత లేక పోవడం మాత్రం కొట్టొచ్చినట్లు కనబడుతున్న వాస్తవం."

"సమస్య తలెత్తినప్పుడు తప్ప దైనందిన జీవితంలో దైవానికి తొలి ప్రాధాన్యం ఇవ్వడం తక్కువేనంటున్నారు."

ఈ విధమైన భక్తి వలన ఏ విధమైన మేలు ఒనకూడదు. ఇది వేషధారణ, మోసం. 'పైకి' కనబడడానికి చెప్పుకోడానికి 'భక్తి' పేరిట కొన్ని పనులు చేయడం జరుగుతుంది. 'భక్తి' వేషంలో కొందరు ప్రజలను మోసం చేస్తున్నారు. పైకి పెదాలతో తిను తిను అంటారు, హృదయంలో లెక్కలు వేస్తారు, లేమిలో ఉన్నవారిని చూచి బాగా తినండి, మంచి బట్టలు కట్టుకొనండి, సుఖంగా ఉండండి అని జాలిగా, ప్రేమగా మాట్లాడతారు. గాని ఆ పేదవాళ్లకు ఏమీ ఇవ్వరు, పెట్టరు. లేని శాంతి ఉన్నట్లుగా, "శాంతి శాంతి" అని జపిస్తూ ప్రజలను భ్రాంతిలోనికి నెట్టి వారి గాయమును పై పైన నయము చేస్తున్నారు (యిర్మీయా 6:14). కొందరు పెదవులతో (తమ పదవుల కోసం) దేవునిని పూజిస్తున్నారు. గాని వారి హృదయాలు ఆయనకు దూరంగా వున్నాయి. వేషంలో చూపే భక్తిని వారు చేసే పనులు వెక్కిరిస్తున్నాయి. దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని అసహ్యులును, అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులైయుండి తమ క్రియల వలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు (తీతుకు 1:16).

ఇట్టి పనులు పత్రికలలోను, టి.విలలోను మస్తుగా చూస్తున్నాం. కొంగ భక్తి దొంగ భక్తిని దైవ భక్తిగా చూపడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. భక్తి పేరిట, భగవంతుని పేరిట చాలా హేయమైన కార్యాలు జరిగిపోతున్నాయి. కుయుక్తి, మోసం, దగా భక్తి ముసుగులో జరుగుతుండడం వింతనిపిస్తుంది. ఈనాటి కొన్ని అపాయాలకు, ప్రమాదాలకు శక్తిలేని భక్తి, దేవుని భయము లేని భక్తి పాపము మానలేని భక్తి, జనాన్ని వంచించే భక్తి కారణమవుతున్నాయి.

భక్తి కూడబెట్టేది కాదు, కూడుబెట్టేది; దోచుకొనేది కాదు దోచి పెట్టేది. మోసగించేది కాదు మోసం నుండి కాపాడేది నిజమైన భక్తి. దేవునికి నచ్చే భక్తి ఏదంటే పేదసాదలను ఆదుకొనేదని, పాపమలినము తనకంటకుండా కాపాడుకొనేదని బైబిలు చెబుతుంది. భక్తి ముక్తికి మార్గంగా భావించి కుయుక్తిని విడవాలి.

**20. దొంగ గురువులు :**

"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చును. ఏలయనగా - "మనుష్యుల మధ్య దొంగ గురువులు, నకిలీ దేవుళ్ల ఎక్కువవుతున్నారు".

కొందరు పైకి భక్తిపరుల్లా నటిస్తూ రహస్యమందు దుష్టుల్లా నడుచుకొంటారు. అంగడిలో దొంగ సరుకుల బెంగ ఎక్కువగా ఉంది. దొంగ వలన ఎలాంటి నష్ట కష్టాలుంటావో 'దొంగ' గురువుల వల్ల, దొంగ బాబాల వల్ల, దొంగ భక్తి వలన కూడా అలాంటి నష్టాలు, కష్టాలు ఉంటవి. దొంగ నోట్లు, దొంగ ఓట్లు వలన జనం మోసపోతున్నారు. కీడు, పాడు జరుగుతుంది. చివరి దినాల్లో 'అబద్ధ (దొంగ, కపట) క్రీస్తులును, అబద్ధ (దొంగ, కపట) ప్రవక్తలును, (గురువులు, బోధకులు) వచ్చి సాధ్యమైతే దేవుడు ఎన్నుకున్నవానిని కూడా తప్పుదారి పట్టించడానికి మాటలు అద్భుతాలు చేసి చూపిస్తారు (మత్తయి 24:24). అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల (శిష్యుల) వేషం వేసుకొనిన దొంగ అపొస్తలులును (గురువులు) మోసగాండ్రగు పనివారునైయున్నారు. సాతాను తానే 'వెలుగు దూత' వేషం వేసుకుంటాడు (2కొరింథీ 11:13-15). పూర్వం ప్రజల మధ్య దొంగ ప్రవక్తలు కూడా ఉండేవాళ్లు అదే విధంగా మీ (మన) మధ్య కూడా దుర్బోధకులు ఉంటారు (2పేతురు 2:1). "ప్రతి చెట్టు దాని ఫలముల వలన తెలియబడును" (లూకా 6:44). అబద్ధ (దొంగ) ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడండి. వారు గొర్రెల చర్మములు వేసుకొని మీ యొద్దకు వత్తురు. కాని లోపల వారు "కౄరమైన తోడేళ్లు" (మత్తయి 7:15). వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు.

**21. దయ్యాల బోధలు :**

కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన (భక్తి వేషం, యుక్తి మాటలు) మోసపరచు ఆత్మవలన, పూనకాల వలన, అబద్ద ప్రవచనాలు, భవిష్యవాణి వలన, దయ్యముల బోధ యందు లక్ష్య ముంచి (ఆసక్తి కలిగి, అనుసరించి) విశ్వాస భ్రష్టులగుదురు (1తిమోతి 4:1,2).

అంత్యదినములలో దొంగ బోధకులు (గురువులు) దయ్యాల బోధ చేస్తూ దరిద్ర (చెడ్డ) జీవితం సాగిస్తారు. తప్పుడు బోధలు చేస్తారు. అబద్దాలను వేద వాక్కులుగా చెబుతారు. న్యాయానికి, ధర్మానికి, సహజత్వానికి, వేద వాక్కులకు విరోధముగా బోధిస్తారు. ఉపదేశం చేస్తారు. కొత్త, చెత్త బోధలు చేస్తారు. ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తారు. వీరు పచ్చి అబద్ధికులు వట్టి అవకాశ వాదులు. వీరి మనస్సాక్షి (అంతరాత్మ) మొద్దుబారి ఉంటుంది.

## ఘనముగా జరిగిన సువార్త దండయాత్ర

**సీతానగరం :** సీతానగరం మండలం, పెద్దకొండేపూడి గ్రామంలో ప్రభువైన యేసుక్రీస్తు సంఘం ఆధ్వర్యములో సువార్త దండయాత్ర దేవునికి మహిమకరముగా జరిగింది. ఈ సువార్త దండయాత్రలో సంఘకాపరి రెవ.పి.ఎమ్.రాజు, సీతానగరం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, పెద్దకొండేపూడి గ్రామం పాస్టర్ జయ్‌రాజు, పాస్టర్ విజయ్, పాస్టర్ జాన్, పాస్టర్ విక్టర్ మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఘనముగా జరిగిన సండేస్కూల్ ఉపాధ్యాయుల శిక్షణ




**కంధమాల్ :** 2024 ఏప్రియల్ 16వ తేది మంగళవారం ఒడిశాలోని కంధమాల్ జిల్లా, అత్యంత లోతైన గిరిజన ప్రాంతం బల్లిగూడలో ఆదివారం పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమము ఘనముగా జరిగింది. అనకాపల్లి నుండి వచ్చిన బ్రదర్ ఎమ్.సమర్పణ కుమార్ వాక్యసందేశము అందించారు. రాజమండ్రి నుండి వచ్చిన బ్రదర్ టి.రామారావు, శైలజా లు సండేస్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.



## ఆస్ట్రేలియాలో బిషప్‌పై హత్యాయత్నం

ఆస్ట్రేలియా, సిడ్నీ, క్రైస్ట్ ది గుడ్ షెఫర్డ్ చర్చ్, ఆరాధనలో ఉండగా బిషప్ మార్ ఇమ్మానుయేల్‌ను ఒక దుండగుడు పెన్ నైఫ్‌తో పదే పదే పొడిచిన ఘోర హత్యాయత్నంకి పాల్పడ్డాడు. నేలకు ఒరిగిన దైవజనుడు వెంటనే ఆసుపత్రికి తరలించారు. దేవుని కృపను బట్టి ప్రాణపాయం నుండి తప్పించుకున్నారు.





# మన అంచనాలకు మించి జ్ఞానము పెరుగుతున్నప్పుడు

దానియేలు 12:4లో మనుష్యుల తెలివి అధికమగును అని వ్రాయబడివుంది. అలాగుననే లోకములో తెలివి అధికమైనది. తెలివి పెరిగిన కొలది స్వంత నిర్ణయాలు అధికమౌతాయి. తల్లిదండ్రుల మాటలు వినరు, సమాజము అంటే భయం లేదు, ఎవరి ఇష్టానుసారముగా వారు నిర్ణయాల తీసుకుంటారు. అంతేకాదు, తెలివితేటలు అధికమగుట కొలది భయము, ఆందోళన అధికమౌతుంది, శాంతి అధికం కాదు.

**జ్ఞానమును బోధించు నివేదిక గమనించండి :**

1. క్రీ.శ. 1800 నుండి క్రీ.శ. 1900 వరకు
- జ్ఞానము రెండంతలు అధికమైనది - వందేళ్ళకోసారి.
2. 1900 - 1945 వరకు
- జ్ఞానము రెండంతలు పెరిగింది - 25 యేళ్ళకోసారి.
3. 1945 - 1994 వరకు
- జ్ఞానము రెండంతలైనది - పదేళ్ళకోసారి
4. 1994 - 2006 వరకు
- జ్ఞానము రెండంతలు పెరిగింది - యేడాదిన్నరకోసారి
5. 2006 - 2011 వరకు
- జ్ఞానము రెండంతలు వృద్ధియైంది - పదకొండు గంటలకోసారి.

ఔను, లోకజ్ఞానము నేడు నానాటికి పెరుగుతుంది. జ్ఞానము పెరుగుతున్న కొలది మనస్సు 'నెమ్మదిలేకుండ పోతుంది. హృదయము తనంతట అదే వెనక్కినెట్టబడుతుంది.

మన అంచనాలకు మించి జ్ఞానము పెరుగుత్తున్నప్పుడు వార్త - మనకు శాంతినిచ్చే వార్తగా ఉండాలి. సమాచారము - మనకు శాంతి సమాచారముగా ఉండాలి. కాని అవి ఆలాగు లేవు? కారణం, మానవుని జ్ఞానము, తెలివిలో శాంతి, సంతోషములు పట్టబడలేదు. మానవుడు అన్వేషించే శాంతి యేసయ్య యొద్ద ఉన్నది.

ఈ సత్యం సువార్త పరిచర్యకు సాటియమైనది మరొకటి లేదని తెలియజేస్తుంది. యేసు మాత్రమే "సమాధానకర్తగా" జన్మించెను (యెషయా 9:6). యేసు రక్తము ద్వారా మానవునికి సమాధానము (కొలస్సీ 1:20). సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము (ఫిలిప్పీ4:7). - సహో.ఎమిల్ జెబాసింగ్

# జాన్‌వెస్లీ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న సాంఘీక కార్యక్రమములు

**రాజమండ్రి :** జాన్ వెస్లీ ఫౌండేషన్ ద్వారా రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో అనేక సాంఘీక కార్యక్రమాలు జరుగుచున్నాయి. ఇప్పటి వరకు 150కి పైగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడమే కాకుండా 40,000 మందికి ఉచితంగా మందులు అందించడం జరిగింది. వీటితో పాటుగా 65 ఆదర్శ ఎడ్యుకేషన్ సెంటర్స్ ద్వారా మురికివాడలలో ఉన్న అనేక మంది పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నారు. వెనుకబడిన 100 మందికి పైగా స్త్రీలకు కుట్టుమిషన్ కేంద్రం ద్వారా చేతిపనిని కల్పించడమే కాకుండా అనేక మంది స్త్రీలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేయడం జరుగుతుంది.

# ఘనముగా జరిగిన ప్రేయర్ ఫెలోషిప్



**దివాన్‌చెరువు :** 2024 ఏప్రియల్ 13వ తేది శనివారం రాజమండ్రి రూరల్, దివాన్‌చెరువు గ్రామంలో (NIKA NIVASEM) నికా నివాసంలో దైవజనులు ఎ.ఆనందరావు, బ్రదర్ జయబాబు ఆధ్వర్యంలో ప్రేయర్ ఫెలోషిప్ ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమునకు అనేక గ్రామాల నుంచి అనేక మంది దైవజనులు కూడి వచ్చి ఈ ప్రార్థన బృందంలో పాల్గొని దేశం కొరకు దేశ రక్షణ కొరకు దైవజనులు దైవజనురాండ్లు కొరకు సంఘముల కొరకు సంఘముల క్షేమము కొరకు ఇలాంటి ప్రార్థనా బృందాలు అనేకమయ్యాకమై ప్రార్థించాలని దైవజనులందరు కూడి ప్రార్థించడం జరిగింది. దేవుని దయ యందును మీ అందరి ప్రార్థన సహకారంతో ప్రేయర్ ఫెలోషిప్ ఇంకను అభివృద్ధి చెందాలని కోరారు.


## గమనిక

మహిమ శబ్దం పత్రికలో ప్రచురించిన యే ప్రకటనలు అయిన ఇతర పత్రికలలో ప్రచురించినచో మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సంబంధము లేదు. మరియు మా పత్రికలో ప్రచురించే ప్రకటనలకు మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సబంధం లేదు. ప్రకటనలకు పూర్తి బాధ్యులు ప్రకటనకర్తలు మాత్రమే. దయచేసి పాఠకులు గమనించగలరు.

# ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై స్పందించిన పోప్ ఫ్రాన్సిస్



2024 ఏప్రియల్ 13వ తేది శనివారం ఇరాన్ డ్రోన్‌లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడి చేయగా, పశ్చిమాసియాలో ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఈ దాడులు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని, దీనిని వెంటనే ఆపివేయాలని రెండు దేశాలను



కోరుతుండగా, ఈ ఆందోళనలపై పోప్ ఫ్రాన్సిస్ ఆదివారం స్పందించారు.

మిడిల్ ఈస్ట్‌ను మరింత పెద్ద సంఘర్షణలోకి లాగే ప్రమాదంతో కూడిన ఈ చర్యలను వెంటనే ఆపివేయాలని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో యాత్రికులతో ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడి వార్తలను ఆందోళన, బాధ కలిగించాయి. ఇలాంటి హింసను పెద్దవి చేయవద్దని రెండు దేశాలను కోరారు. ఎవరూ ఇతరుల ఉనికిని బెదిరించకూడదు. అన్ని దేశాలు శాంతి కోసం నిలబడాలి. ఇజ్రాయెల్ - పాలస్తీనియన్లు రెండు పక్కపక్కనే సురక్షితంగా ఉండటానికి సహాయం చేయాలని పోప్ ఫ్రాన్సిస్ అన్నారు. గతంలో కూడా అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ఘటన సమయంలో పోప్ స్పందించారు. ఇజ్రాయేలీ బందీలను వదిలి, మానవతా సహాయం అందించడానికి అనుమతించేందుకు గాజాలో కాల్పుల విరమణ, చర్చలకు పోప్ పిలుపునిచ్చారు.






# ప్రార్థనల్లో తోటి సహాయకులారా

కొన్ని దినాల క్రితం నేను ఒక పుస్తకం చదివాను, అది "కృంగని మనస్సుకు దివ్య ఔషదము చికెన్ సూప్" అని దాని అర్ధము ఇది ఒక ఆసక్తికరమైన కథగా నేను గ్రహించాను.

ఒక మనష్యుడు ప్రతిదినము రెండు కుండలతో తన బావి నుండి యింటికి నీరు తీసుకువచ్చేవాడు. వాటిలో ఒక కుండ కొంత పగిలి నీళు ్ళ ధారగా ఒలకుతున్నాయి రోడ్లు వెంబడి. పగిలిన కుండతో యిల్లు చేరే సమయానికి ఆకుండలో సగము నీళ్లే మిగిలేవి. ఆ కుండ ఒకనాడు, తన యజమానితో అన్నదిగదా! "నేను ఎందుకు పనికిరానిదానిని, నన్ను వదిలి పెట్టు" అని. అప్పుడా యజమాని అన్నాడు గదా! నీవు పగిలి నీళ్లు ఒలుకుతున్నప్పుడు నేను చూసాను నిన్ను, ఐతే బాట వెంబడి కొన్ని పూల విత్తనాలు నాటాను నిన్ను బట్టి యిప్పుడు చూడు బాట వెంబడి ఎన్ని రంగుల పూల మొక్కలు ఎదిగాయో, దాదాపు 110కి పైగా రకాలు వుండవచ్చు అని అన్నాడట.

ఈ కథ వల్ల మనకర్ధం అయ్యేది ఏంటంటే, మన బలహీనతలను, సమస్యా గత సమయాలను తన మహిమార్థము మలచుకొంటాడని దానర్థము. అపో.పౌలు ద్వారా ప్రభువు మనతో 2కొరింధి 12:9 "నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని" చెప్పుచున్నాడు. మనందరిలో ఏవో కొన్ని బలహీనతలుండుట సహజం, అది మానవనైజంకూడ. ఎప్పుడైతే వాటిని ప్రభువుచేతిలో పెట్టుతామో, అప్పుడే ప్రభువు వాటిని తీసుకొని, ఒక నిర్దిష్టమైన పనికి ఉపయోగిస్తాడు. బలహీనతీలు మనలను ధీనమనస్సుగలవారిగా చేస్తాయి. ఈ దీనమనస్సు గలవారినే ప్రభువు తన పనికి వాడు కుంటాడు. ప్రతి విపత్కర పరిస్థితిలోను, బలహీనత యందును ఆ ప్రభువు. శక్తి నిచ్చి మనలను దీనమనస్కులుగా చేసి తన పనిలో వాడుకొనునుగాక! **– నోయల్ కొటియన్**

# ప్రేమ భాష

మాతృభాష తప్పితే మరే భాష అయినా ఎవరికీ క్షుణ్ణంగా రాదు. కానీ క్రైస్తవులముగా అన్ని భాషలను మించిన భాష ఒకటి మనకు తెలియును. అది ప్రేమభాష,

సువార్తను ప్రకటించుటకు ఈ భాష రావలెను. అనర్గళంగా మన మాతృభాషలో ప్రసంగించినను, తడబడకుండా యితర భాషల్లో మాట్లాడినను ఈ ప్రేమభాష రాకపోతే మన మాటలు నిస్సారంగానూ, మ్రోగెడు కంచువలెను, గణ గణ తాళము వలెను ఉంటాయి. మన ప్రభువు యొక్క సువార్తమానమును ఇతరులతో పంచుకొన వలసిన బాధ్యత మనమీద ఉన్నను, జాలి, కరుణా, ప్రేమ చూపకపోతే వ్యర్థులమే.

మంచి సమరయుని గూర్చి చెప్పుతూ ఒక బిషప్ గారు తన స్వీయాను భవాన్ని ఈ విధంగా చెప్పారు! నేను మధ్యాహ్నం హోటలుకు వెళ్ళుచున్నాను. దారిలో వడదెబ్బ తగిలి ఒక అబ్బాయి రోడ్డు మీద పడిపోయి ఉన్నాడు. చుట్టూ జనం మూగి ఉన్నారు. కానీ ఎవరూ సహాయం చేయడం లేదు. నేను హోటల్ కి వెళ్ళి భోంచేసి గంటన్నర తరువాత తిరిగి వస్తుండగా ఆ అబ్బాయి ఇంకా అక్కడే పడున్నాడు. ఎవరు సహాయం చేయలేదు. ఈ రోజుల్లో సమరయుడి లాంటి వ్యక్తులే లేరు అన్నారట. మరి బిషప్ గారు ఎందుకు సహాయం చేయలేదో?

మనం ఎవరికైనా సువార్త ప్రకటించినపుడు ప్రేమభాషలో మాట్లాడితే వారికి బాగా అర్ధం అవుతుంది.

– డా॥పి.బి.మనోహర్

● ప్రతీ సారి నీవు విజ్ఞాపన చేయుటకు ముందుగా మౌనముగా నుండి మొదట దేవుని మహిమలో ఆరాధించుము. ఆయన ఏమి చేయగలడో మరియు విమోచింపబడిన తన ప్రజల మొఱ్ఱలు విని ఎంతగా ఆనందించునో ఆలోచించుము. క్రీస్తు నందలి నీ స్థానము మరియు ఆధిక్యతను గూర్చి యోచించి, గొప్ప వాటిని ఆశించుము **– ఆండ్రూ ముర్రే**












Edited, Printed & Published by G. Nageswara Rao, On behalf of Mahima Sabdham Imprints, 73-4-1, Narayanapuram, Rajahmundry. Cell : 93902 09376